# ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు




## ▪ సభలకు అనూహ్య స్పందన

**నార్సింగి, జూన్ 12 (సిరి న్యూస్) :** మండల కేంద్రం లోని రైతు వేదిక లో రెవెన్యూ సదస్సుల చివరి రెండు రోజులు అయిన బుధవారం, గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పై ప్రజలు తహసీల్దార్ కు దరఖాస్తులు అందజేశారు. రైతులకు, అర్జీ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్ కరీం మాట్లాడుతూ జూన్ మూడో తేదీ నుంచి 12 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా చివరి సభలో నార్సింగి పట్టణ కేంద్రం నుంచి బుధవారం 68 దరఖాస్తులు రాగా, రెండవ రోజు సభ లో 63 దరఖాస్తులు, మొత్తం మీద పట్టణ కేంద్రం లో 131 దరఖాస్తులు అందాయని తెలిపారు. మండల పరిధి లోని రెవెన్యూ గ్రామాల నుంచి 476 దరఖాస్తులు వచ్చాయని, అన్నీ కలుపుకొని మండల వ్యాప్తంగా 607 దరఖాస్తులు అందాయని వివరించారు. అందిన దరఖాస్తులను పరిశీలించి ఉన్నత అధికారులు తెలిపిన విధంగా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. మండలం లో నిర్వహించిన భూ భారతీ రెవెన్యూ గ్రామ సభలు విజయవంతం అయ్యాయని, సభలు సజావుగా సాగడానికి సహకరించిన సిబ్బందికి ఈ సందర్భంగా తహశీల్దార్ షేక్ కరీం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, మేఘన, సర్వేయర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్లు శ్రావణ్, నవీన్, బాలయ్య, సిద్ధి రాములు, ఏ.ఎస్.ఓ మల్లేశం, రెవెన్యూ సిబ్బంది మహేష్, ప్రశాంత్, అశోక్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు పంపిణీ

## ▪ పంపిణీ చేసిన ఎంఈఓ తారా సింగ్

**నర్సాపూర్, మే 12 (సిరి న్యూస్) :** వేసవి సెలవులు ముగియడంతో గురువారం నుండి పాఠశాలలు పున:ప్రారంభం అయినాయి కావున నర్సాపూర్ మండలంలో మొదటి రోజున అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి తారా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తామని , బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయుటకు మండల ఉపాధ్యాయులు చాలా కృషి చేశారని మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫాంలో పంపిణీ దేశమని అన్నారు. ఎల్ ఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్ సుధాకర్ గౌడ్, సీ ఆర్ పి లు భైరవ రెడ్డి,సుజాత, పాల్గొన్నారు....




# ఎంపీడీవోకు పంచాయతీ ట్రాక్టర్ల తాళాలు అప్పగింత

**నార్సింగి, జూన్ 12 (సిరి న్యూస్) :** రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ పిలుపు మేరకు మండల పరిధి గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల తాళాల ను స్థానిక ఎంపీడీవో ఆనంద్ కు అప్పగించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో చెత్త సేకరణ కోసం గత ప్రభుత్వ హయాం లో కొనుగోలు చేసిన ట్రాక్టర్లు నేడు పంచాయతీలకు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కొరత ఉన్నందున ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారిందని, గ్రామ పంచాయతీ లకు నిధుల కేటాయింపు లేక పోవడంతో అప్పులు తెచ్చి పనులు నిర్వహించాల్సి వస్తుందని వాపోయారు. వాటికి అవుతున్న ఖర్చుల వలన అప్పు లలో కూరుకు పోతున్నామని, ట్రాక్టర్ల లో డీజిల్ నింపి నడిపే పరిస్థితిలో లేమని, ఆర్థిక భారాన్ని మోయడం తమ వల్ల కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు అంజి రెడ్డి, యాదగిరి, వినోద్, రాజు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు

**నార్సింగి, జూన్ 12 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు ప్రతిష్ఠాత్మకంగా అమలు పరిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం నిర్మాణానికి మండలంలోని వల్లూరు ను పైలట్ ప్రాజెక్ట్ గా ఎన్నుకుని నిర్మాణం మొదలు పెట్టారు. గురువారం స్థానిక ఎంపీడీఓ ఆనంద్, హౌసింగ్ ఏఈ రియాజ్, హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ బలరాం, మండల పరిధి గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో పాటు సందర్శించి నిర్మాణ సరళిని పరిశీలించారు. గ్రామాలలో ఇండ్లు మంజూరైన లబ్దిదారులు ఇంటిని నిర్మించేటప్పుడు వల్లూరు లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నమూనాలను బట్టి నిర్మించాలని సూచించారు. మంజూరు అయిన ఇళ్ళు శరవేగంగా పూర్తి అయ్యేలా చూడాలని, నిర్మాణ దశ ఫోటోలు ఇతర వివరాలు సవ్యంగా నమోదు చేయాలని, బిల్లు మంజూరుకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎంపీడీఓ అన్నారు.



# వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు

**కొల్చారం, జూన్ 12 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో గురువారం నాడు వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. షేక్ .ఎన్. మీరా, డైరెక్టర్ అటారి జోన్ - మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంట మార్పిడి చేస్తూ అలాగే పండించిన పంటకి విలువని జోడించినప్పుడు అధిక లాభాలు పొందుతారని రైతులకు సూచించడం జరిగింది. అలాగే డాక్టర్ వి. కే. సింగ్ డైరెక్టర్ క్రీడా మాట్లాడుతూ నెలల్లో సేంద్రియ కార్బనాన్ని పెంపొందిస్తూ నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ మంచి దిగుబడులు సాధించాలని వివరించారు అలాగే వ్యవసాయంలో డ్రోన్ వల్ల కలిగే లాభాలను గురించి కూడా వివరించడం జరిగింది. అలాగే భారతీయ వరి పరిశోధన సంస్థ నుండి డాక్టర్ మహేందర్ కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ మాట్లాడుతూ వరిలో కలుపు మరియు పోషక యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సురేష్ కుమార్ గారు, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, SKLTSHU, డాక్టర్ కిషన్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, PUNRTVU, మరియు వివిధ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పాల్గొనారు అలాగే కృషి విజ్ఞాన కేంద్ర, సీనియర్ సైంటిస్ట్ & హెడ్ డా.యస్.డి.నల్కర్, డా.యన్.ప్రతాప్ రెడ్డి, పి.రవి కుమార్, డి.ఎ.వో వినయ్ విన్సెంట్, యం.ఎ.వో. శ్వేత, ఏఈఓ రాజశేఖర్ గారు, కోరమాండల్ ప్రతినిధి శ్యామ్ సుందర్ రెడ్డి గారు మరియు రైతు సోదరులు పాల్గొనారు



# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## ▪ వెల్దుర్తి తహసీల్దార్ బాలలక్ష్మి

**వెల్దుర్తి, జూన్ 12 (సిరి న్యూస్) :** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, నెల రోజుల్లోపు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజ్యలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నర్సింగ్ యాదవ్ , సర్వేయర్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

